ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16-7-2025 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసుకోవడానికి కేంద్రం, ఉభయ తెలుగు రాష్ట్రాలు అంగీకారానికి వచ్చాయి. ఈరోజు కొత్త ఢిల్లీలో నిర్వహించిన సమావేశానికి ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

2. దేశంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజనను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

3. వ్యాపారాల ద్వారా సొంత ఆదాయాన్ని పొందాలని మహిళలకు రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.

4. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ యెల్లో హెచ్చరికను జారీ చేసింది.

**BANAKACHARLA:**

ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవడానికి కేంద్రం, ఉభయ తెలుగు రాష్ట్రాలు అంగీకారానికి వచ్చాయి. ఈరోజు కొత్త ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, ఎన్ చంద్రబాబు నాయుడు తమ సాగునీటి శాఖ

మంత్రులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఈనెల 21వ తేది లోగా ఏర్పాటు చేసే కమిటీలో కేంద్రం, రాష్ట్రాల నుంచి అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. గోదావరి నదీ యాజమాన్య మండలి హైదరాబాద్ నుంచి పని చేస్తుందని, కృష్ణా నదీ యాజమాన్య మండలి ఆంధ్రప్రదేశ్ లోని అమరావతి నుంచి పని చేస్తుందని తెలిపారు, కేంద్ర జలవనరుల కమిటీ CWC సిఫారసుల మేరకు శ్రీశైలం ఆనకట్ట మరమ్మత్తులు, భద్రతా చర్యలను చేపట్టాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

కృష్ణా నదీ జలాల వినియోగంలో రెండు రాష్ట్రాల మధ్య అనుమానాలను తొలగించేందుకు అన్ని ప్రాజెక్టుల వద్ద ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

**బైట్ ... ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**DESK**

**KRISHI YOJANA:**

వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజనను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. పంట వైవిధ్యం , స్థిరమైన వ్యవసాయ పద్ధతులను పెంచడం , పంటకోత తర్వాత ఫలసాయం నిల్వను పెంచడం , నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడం ఈ పథకం లక్ష్యం గా ఉంది. కేబినెట్ సమావేశం తర్వాత న్యూఢిల్లీలో మీడియాతో సమాచార , ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ...

**S/B ... ASHWINI VAISHNAV**

**NSD**

**INDUSTRIES:**

రాష్ట్రం సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత పరిశ్రమలకు గమ్య స్థానంగా ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈరోజు హైదరాబాద్ సచివాలయంలో ఫ్రాన్స్, కౌన్సిల్ జనరల్ మార్క్ ల్యామి, ఆయన బృందం ఉప ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను అధ్యయనం చేయాలని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ఫ్రాన్స్ ప్రతినిధి బృందాన్ని కోరారు.

**PN**

**SURRENDER:**

మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటి సభ్యుడు ఆత్రం లచ్చన్న పోలీసులకు లొంగిపోయారు. ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ సమక్షంలో లొంగిపోయిన ఆయన యువతకు ఒక విజ్ఞప్తి చేస్తూ... ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు.

**S/B … ATHRAM LACHANNA**

**PTC, MNCL**

**HIGHWAYS:**

దేశంలోని వెనుకబడిన ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర రోడ్డు రవాణ , రహదారుల శాఖ సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా అన్నారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి బ్లాక్‌ను ఆయన ఈరోజు సందర్శించారు. స్థానిక గిరిజనులతో సంభాషించిన మంత్రి, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

**S/B … HARSH MALHOTRA**

**PTC, ASF**

**BRS:**

మేడిగడ్డ బ్యారేజి వద్ద బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో

ఆయన దళితబంధు సాధన సమితి సమావేశంలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజీ కూలిందని పదే పదే చెబుతున్నా దీనిపై చర్చకు రావడం లేదని విమర్శించారు. ఈ ఈ విషయంలో గతంలో కూడా బీఆర్ఎస్ బహిరంగ చర్చకు రావాలని ముఖ్యమంత్రిని పిలిచిందని తారక రామారావు గుర్తి చేశారు.

**MSL**

**బ్రేక్**

**MAHILA SHAKTHI:**

పెద్దపల్లిలో నియోజకవర్గం వారి ఇందిరా మహిళా శక్తి వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అర్హులైన స్వయం సహాయక సంఘాల మహిళలకు మంత్రి శ్రీధర్ బాబు, అనసూయ సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు వడ్డీ లేని రుణాలు, రుణ భీమ, ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... వ్యాపారాల ద్వారా సొంత ఆదాయాన్ని పొందాలని మహిళలకు పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలలో మరింత మంది మహిళలు సభ్యులుగా చేరాలని, 60 ఏళ్లు పైబడిన మహిళలు, దివ్యాంగులు వేరుగా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**S/B ... SEETHAKKA**

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చడం జరుగుతుందని చెప్పారు. కుటుంబంలో మహిళల పేరిట కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు చెప్పారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళా స్వయం సంఘాలకు 26 వేల కోట్ల రూపాయలకు పైగా బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు చెప్పారు. పెద్దపల్లికి బి హబ్ ను కేటాయించినట్లు, ఇది త్వరలో పని చేస్తుందని శ్రీధర్ బాబు చెప్పారు.

**PTC, PP**

**FLOOD MANUAL:**

నిర్మల్ జిల్లాలో వరద ముంపు ముందస్తు చర్యలకు ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ తెలిపారు. ఈరోజు జాతీయ విపత్తు నిర్వహణ దళం అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీరాంసాగర్, స్వర్ణ, కడెం ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

**PTC, NRML**

**NANO UREA:**

ములుగు జిల్లాలో నానో యూరియా, నానో డిఏపి వాడకం వల్ల కలిగే లాభాలను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ రైతులకు వివరించారు. రాంచంద్రాపురంలో ఇఫ్కో లోను వ్యవసాయ శాఖలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... నానో యూరియా రైతుల మీద ఆర్థిక భారాన్ని, నేల పగుళ్లను తగ్గిస్తుందని అన్నారు.

**S/B … DIWAKAR TS**

**PTC, MULUGU**

**WEATHER:**

రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. రేపు, ఎల్లుండి నల్గొండ, సూర్యాపేట్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, రాష్ట్రంలో 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అధికారులు తెలిపారు.

**PN**

**EDUCATION:**

విద్యార్థులలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి ఆయిల్ బోర్డులను ఏర్పాటు చేయాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ( CBSE) పాఠశాలలను కోరింది. పోషకమైన, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు , కార్యాచరణ కార్యక్రమాల లభ్యత ద్వారా పాఠశాలల్లో

ఆరోగ్యకరమైన భోజన  అలవాట్లను ,  వ్యాయామాన్ని ప్రోత్సహించాలని అన్ని పాఠశాలల అధిపతులకు రాసిన లేఖలో CBSE కోరింది.

**NSD**

**GAS CONNECTIONS:**
రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు లభిస్తాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈరోజు ఆయన జిల్లాలో మొరపాక గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు, ప్రీ ప్రైమరీ, ప్రాథమిక జిల్లా పరిషధ్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**PTC, RS**

**SWACHH SARVEKSHAN:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సింగారం, నారాయణపూర్ గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం మురుగునీరు, రోడ్లు, అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిశీలించింది. ఆయా ప్రాంతాల్లో అమలవుతున్న పారిశుధ్యం పద్ధతులను వారు పరిశీలించారు.

**PTC, RS**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 16th JULY, 2025**
**MSL:HR (Released at 15:47) PAGE NO: 01**

**<u>MAHILA SHAKTHI:</u>** Constituency wise Indira Mahila Shakthi celebrations have been held at Peddapally. Ministers D Sridhar Babu, Anasuya Sitakka and Tummala Nageswar Rao handed over checks relating to zero interest loans, loan bima, and accident insurance to the eligible women SHGs on the occasion. Anasuya Sitakka called upon women to start their businesses to gain earnings of their own. The minister asked women to join new members in the groups and start separate groups for those who are above 60 years and differently-abled.

**(SOUNDBYTE- SITAKKA)**

Speaking on the occasion, Tummala Nageswar Rao said all assurances given to women are being fulfilled one by one. He said new rations cards and Indiramma

houses are being given in the names of women in the family. Speaking on the occasion, Sridhar Babu informed that over 26 thousand crore rupees bank linkages have been given to women SHGs after the Congress government formed in the state. He also said W-hub have been allocated to Peddapalli and it will be commencing soon. ----PTC /PP 15

**FLOOD MANUAL**: Nirmal District collector Abhilasha Abhinav today said the flood manual has been prepared to take preventive measures during floods. Speaking at the Awareness programme relating to NDRF activities during floods, the Collector asked the people to be on alert especially when Sriramsagar, Swarna, Kadem projects receiving flood waters. The NDRF teams are creating awareness during the past 15 days of various mandals in the district among people about measures to be taken during floods.

**(SOUNDBYTE- COLLECTOR ABHILASHA)** PTC/NRML7

**NANO UREA**: Mulugu District collector Diwakar TS explained the advantages for farmers in using Nano Urea and Nano DAP. Speaking at an awareness programme held Agriculture department and IFFCO in Ramachandrapuram , the district collector said nanor urea wil reduce the financial burden on farmers and also reduce soil erosion.

**(SOUNDBYTE- DIWAKAR TS)** PTC/MLGU 5



**EDUCATION:** The Central Board of Secondary Education (CBSE) has asked schools to establish Oil Boards to promote a healthy lifestyle among students. In a letter to all the heads of schools, CBSE has asked them to promote healthy meals and physical activity in schools through the availability of nutritious, healthier food options and activity initiatives. It has also asked them to encourage students to use stairs, organise short exercise breaks, and facilitate walking routes. NSD 6

**KRISHI YOJANA:** Union Cabinet today approved Prime Minister Dhan-Dhaanya Krishi Yojana to enhance agricultural productivity. The scheme aims to increase crop diversification and sustainable agricultural practices, augment post-harvest storage, improve irrigation facilities and facilitate availability of credit. Briefing media in Delhi after the Cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, hundred districts will be identified in the country under the scheme, based on three key indicators - low productivity, low cropping intensity, and less credit disbursement. He also said, the scheme will help one crore

70 lakh farmers by implementing convergence of 36 existing schemes across 11 departments and other State schemes.

**(BYTE - ASHWINI VAISHNAW) NSD 10**

**HIGHWAYS:** Minister of State for Road Transport and Highways Harsh Malhotra today said the Government is committed for developing highways in backward areas of the country. Speaking at Tiryani, an aspirational block in Komaram Bheem Asifabad district, he said all measures are being taken to develop tribal areas. He asked Tribal people to make use of the welfare and development programmes that are being implemented by the government.

**(SOUNDBYTE- HARSH MALHOTRA)**

The Minister also visited the Anganwadi Centre to take part in several programmes held on the occasion. PTC/KASF 9

**GAS CONNECTIONS:** Rajanna Sircilla district collector Sundeep Kumar Jha today informed the all government schools in the district will get gas connections soon. He held sudden checkings at Anganwadi Centre, pre primary, primary and Zilla parishand high school at Murapakha village in Vemulawada. PTC/RS 4



**WEATHER:** MET officials have issued Yellow alert of thunderstorm accompanied with Lightning Very likely to occur at isolated places in some districts in the state today. They also issued an alert of heavy rain likely to occur at isolated places tomorrow and the day after in Nalgonda, Suryapet, Nagarkurnool and Wanaparthy districts. There will be low level winds gusting between 30-40 kmph across the State. PN 6

**INDUSTRIES:** Deputy Chief Minister Mallu Bhatti Vikramarka today said the State is a favourable destination for setting up of technology related industries. France Council General Marc Lamy and his team is called on him at the State Secretariat in Hyderabad. The Deputy Chief Minister advised the France delegation to study the available resources in the State. PN 5

**SURRENDER:** Maoists party Telangana state committee member Atharam Lachanna, who surrendered before Ramagundam Police Commissioner, today appealed to youth make use of government welfare programmes. Speaking to our reporter L Srinivas in Mancherial, he asked the members of Maoists' party to come into mainstream of life.

**(SOUNDBYTE – ATHARAM LACHANNA) PTC/MNCL**

**SWACHH SARVEKSHAN:** Central Team of Swachh Sarvekhan Grameen has examined drainage, roads, anganwadi, govt schools, Grampanchayat Offices in Singaram and Naryanpur villages in Rajanna Sircilla district. They carried out Swachh Sarvekshan in these areas to assess the cleanliness practices being followed. PTC/RS 4

**BRS:** BRS working president K Taraka Rama Rao today urged Chief Minister Revanth Reddy to participate in a public debate at Meddigadda barrage. Addressing the Dalit Bandhu Sadhana Samithi meeting held at party office in Hyderabad he criticised the Chief Minister for his repeated allegations that the barrage was "collapsed". Stating that the BRS had invited for a debate earlier also, the BRS leader alleged that the Chief Minister is degrading the dignity of his office. MSL 6



**ADD HIGHWAYS:** Later addressing media the Central Minister said the government is making all efforts to provide amenities like drinking water, education, health and roads to tribal areas.

**(SOUND BYTE – MALHOTRA) PTC/KASF 3**

**UNIVERSITY OF HYDERABAD:** The Youth Advancement, Tourism & Culture (T&PMU) Department has appointed Prof. V. Venkata Ramana from the School of Management Studies, University of Hyderabad, as the new Director of the Hyderabad based National Institute of Tourism and Hospitality Management (NITHM). The appointment has been made on a deputation basis, marking a significant step towards strengthening leadership at the institute. PN 6

**BANAKACHARLA:** The Centre and the Telangana and Andhra Pradesh States have agreed to setup a committee to address river water disputes between the two Telugu states. Telangana Chief Minister A Revanth Reddy and Andhra Pradesh Chief minister N Chandrababu Naid along with their Irrigation ministers have attended the meeting called by the Union Jal Shakti Minister in Delhi today. Speaking after the meeting Andhra Pradesh Irrigation Minister Nimmala Rama Naidu said the committee to be set up by 21st of this month will have Senior officials from both the States and the Centre. He also said Godavari river board will function from Hyderabad in Telangana and Krishna river board will be at Amaravathi in Andhra Pradesh. The meeting also decided to take up repairs and protection measures at Srisailam dam as per the CWC recommendations. DESK 11

**HEADLINES**

1. Telangana and Andhra Pradesh governments have agreed to set up a committee to address river water disputes. Chief Ministers of both Telugu States along with Irrigation Ministers attended the meeting convened by Union Jal Shakti Ministry today.
2. Union Cabinet approved Prime Minister Dan Dhanya Krishi Yojana to enhance agriculture productivity.
3. State women and child Welfare Minister Anasuya Seethakka called upon women to start their business to have their own earnings.
4. MET officials issued yellow warning of thunderstorm today in a few districts.

**ORDER**

BANAKACHARLA – KRISHI YOJANA – HIGHWAYS – ADD HIGHWAYS – BRS -

**BREAK**

MAHILA SHAKTHI - INDUSTRIES – SURRENDER – FLOOD MANUAL – NANO UREA - EDUCATION – GAS CONNECTIONS - WEATHER – SWACHH SARVEKSHAN UNIVERSITY OF HYDERABAD – OTHER ITEMS IF ANY…..